


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

గురువారం 8-10-2026 పేజీలు : 16


## కల్వకుర్తిలో భారీ చోరీ

- 50 తులాల వెండి, 4 తులాల బంగారం,
- రూ.1.50 లక్షల నగదు అపహరణ

13 పేజీలో...

రాహుల్ ప్రియాంక అరెస్టు నిరసిస్తూ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో

## భారీ నిరసన

- సీఈసీ జ్ఞానేశ్వర్ వెంటనే రాజీనామా చేయాలి
- బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

6 పేజీలో...

## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

**- కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా కూకట్‌పల్లిలో పార్టీ శ్రేణుల సమావేశం**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 08: రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అధ్యక్షతన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ




12 పేజీలో...

## ఓటు హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ సమర శంఖం



- వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం

2 పేజీలో...

## విజన్ ఆంధ్ర కథనానికి స్పందన..

- "దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి "కథనంపై అధికారుల చర్యలు
- కోళ్ల ఫారాల వ్యర్థాల తొలగింపు..
- చిన్న కిష్టాపూర్ గ్రామస్థులకు ఊరట

కుకునూరుపల్లి, అక్టోబర్ 07,విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్ గ్రామంలో కోళ్ల ఫారాల వ్యర్థాలతో నెలకొన్న దుర్వాసన, అపరిశుభ్ర పరిస్థితులపై "విజన్ ఆంధ్ర "లో బుధవారం "దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి "అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కోళ్ల ఫారాల వద్ద పేరుకుపోయిన కోళ్ల ఫారాల వ్యర్థాల కారణంగా దుర్వాసన వ్యాపిస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్నీ "విజన్ ఆంధ్ర "కథనం ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో ఎంపీడీఓ మహబూబ్ అలీ వెంటనే స్పందించి, వ్యర్థాలను తొలగించాలని పంచాయతీ కార్యదర్శి రవీందర్‌ను ఆదేశించారు.



పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడంతో గ్రామంలో దుర్వాసన తగ్గి స్థానికులకు కొంత ఊరట లభించింది. ప్రజల సమస్యపై స్పందించి తక్షణ చర్యలు చేపట్టిన అధికారులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలకు వేదికగా నిలుస్తూ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు విజన్ ఆంధ్ర తన బాధ్యతను కొనసాగిస్తుందని పలువురు పేర్కొన్నారు.

## పల్లె దవాఖానలో కరెంటు కష్టాలు

- తొమ్మిది నెల ల క్రితం ప్రారంభించిన ఎమ్మెల్యే కరెంటు ను మరిచారు

2 పేజీలో...

## శివంపేట అభివృద్ధికి రూ.1.53 కోట్ల నిధులు

- రూ.1.43 కోట్లతో కీలక రహదారుల అభివృద్ధి
- రూ.10 లక్షలతో హైమాస్ట్ లైట్లు
- అంబేద్కర్ విగ్రహం నుంచి కుమ్మరివాడ వరకు.. హనుమాన్ ఆలయం నుంచి చర్చి వరకు సీసీ రోడ్లు

5 లో...

# కూలీల ఆటో బోల్తా..

## – ఇద్దరికి గాయాలు



దౌల్తాబాద్,అక్టోబర్ 7 (విజన్ ఆంధ్ర): పెయింటింగ్ పనుల కోసం కూలీలను తీసుకెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడిన ఘటన దౌల్తాబాద్ మండలం లింగరాజ్‌పల్లి శివారులో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు కూలీలు గాయపడ్డారు. సూరంపల్లి గ్రామంలో పెయింటింగ్ పనుల నిమిత్తం కూలీలతో ఆటో వెళ్తుండగా లింగరాజ్‌పల్లి శివారులోకి రాగానే అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో తూప్రాన్ మండల కేంద్రానికి చెందిన ఎల్లం కుడి భుజానికి తీవ్ర గాయమైంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన జితేందర్ కుడికాలి మడమకు గాయమైందని తెలిసింది. సమాచారం అందుకున్న 108 అత్యవసర సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు 108 సిబ్బంది ఈఎంటీ భాను, పైలట్ నర్సింలు.

# ఇసుక టిప్పర్ పట్టివేత

నాగర్ కర్నూల్ జిల్లా,(ఫోటో జర్నలిస్ట్ ) అక్టోబర్ 7 (విజన్ ఆంధ్ర)తెలకపల్లి మండలంలోని రామగిరి నుండి తెలకపల్లి వైపు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ను పోలీసులు పట్టుకున్నారు ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల మేరకు ఏపీ-0 9టి ఎన్ 4005 నెంబర్ గల టిప్పర్ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలించరాదని, అనుమతి లేకుండా ఎలాంటి వాహనాలైనా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై. హెచ్చరించారు.



# ఓటు హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ సమరశంఖం

## వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన

### ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం



మేడ్చల్: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయంటూ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్, అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన చేపట్టారు.మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనలో ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం స్థానిక సంస్థల కలెక్టర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు.అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించకుండా, ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పేరుతో ఒక్క అర్హుడి ఓటు హక్కును కూడా తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ అనుమతించదని స్పష్టం చేశారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించడం, అనర్హుల పేర్లు చేర్చడం వంటి అవకతవకలకు తావులేకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.

ఓటర్ల జాబితా సవరణలో చోటుచేసుకున్న అవకతవకలను వెలుగులోకి తీసుకువచ్చి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్,సీపీఎం జిల్లా కార్యదర్శి సత్యం,సీపీఐ (ఎంఎల్) నాయకుడు సదానందం, తెలంగాణ జన సమితి నాయకుడు లక్ష్మారెడ్డి,సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు రవికుమార్,మల్కాజ్‌గిరి నియోజకవర్గ ఇన్‌చార్జి రామకాంత్‌రెడ్డి,మేడ్చల్ ఆర్టీఓ సభ్యులు జైపాల్ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు,నియోజకవర్గాల నాయకులు,యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్,వెనుకబడిన తరగతుల విభాగం,మైనారిటీ, ఎస్సీ విభాగాలతో పాటు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానలో కరెంటు కష్టాలు

## – తొమ్మిది నెల ల క్రితం ప్రారంభించిన ఎమ్మెల్యే కరెంటు ను మరిచారు

భూపాలపల్లి అక్టోబర్ 07 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలో పల్లె దవాఖానా లో కరెంటు కష్టాలు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ లో పల్లె దవాఖాన నూతన బిల్డింగ్ లో కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అందులో ఉన్నటువంటి స్టాఫ్ కూడా కరెంటు లేక ఉడుకపోతతో పాటు దోమలు కుడుతున్నాయని మేము వైద్యం చేసుడేమో కానీ మేమే రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా అధికారులకు దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన కూడా పట్టించుకునే నాధుడు కరువయ్యారని భూపాలపల్లి జిల్లా కేంద్రానికి కుత వేటు



దూరం లో ఉన్న ఈ దవాఖాన కు నిధులు లేక వెలవెల పోతున్నా పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. అధికారులు ఇప్పటికైనా ఈ యొక్క పల్లె దవాఖాన పై దృష్టి సారించి కరెంటు కష్టాలు తీర్చి ప్రజలు కు సౌకర్యవంతంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ కోతలకు నిరసనగా రోడ్డుపై బైఠాయింపు

## నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్

దౌల్తాబాద్,అక్టోబర్ 7 (విజన్ ఆంధ్ర): విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేస్తూ రైతులు రోడ్డెక్కారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నిరసిస్తూ బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. వ్యవసాయానికి నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంటలు కీలక దశలో ఉన్న సమయంలో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా విద్యుత్ కోతలు విధిస్తుండటంతో వ్యవసాయ బోర్లపై ఆధారపడిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. సరైన సమయంలో నీరు అందక పంటలకు నష్టం వాటిల్లే



ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

### పంటలపై ప్రభావం.. రైతుల్లో ఆందోళన

ప్రస్తుతం పంటలకు నీటి అవసరం అధికంగా ఉందని, ఈ సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల పంటలకు నీరందించలేకపోతున్నామని రైతులు తెలిపారు. ఒకవైపు సాగు ఖర్చులు పెరుగుతుండగా మరోవైపు విద్యుత్ కోతల కారణంగా పంటలు దెబ్బతింటే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

రైతులు ఒక్కసారిగా రోడ్డుపై బైఠాయించడంతో శివాజీ చౌరస్తాలో కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యుత్ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, వ్యవసాయానికి అవసరమైన సమయంలో నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని రైతులు కోరారు.

# 9 అడుగుల కొండచిలువ పట్టివేత



నల్లబెల్లి,అక్టోబర్ 7(విజన్ ఆంధ్ర):మండల కేంద్రానికి చెందిన రైతు పెద్ది కృష్ణారెడ్డి వ్యవసాయ భూమిలో బుధవారం సుమారు 9 అడుగుల పొడవైన కొండచిలువ కనిపించింది. నల్లబెల్లికి చెందిన పిట్టల రమేష్ చాకచక్యంగా దానిని బంధించి పోలీస్‌స్టేషన్‌కు తీసుకురాగా, ఎస్సై ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారి కిరణ్‌కు అప్పగించారు.కొండచిలువతో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. రమేష్‌ను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది కిరణ్, నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతకుంటలో 20 సీసీ కెమెరాలు ప్రారంభం

ముధోల్, అక్టోబర్ 7: విజన్ ఆంధ్ర: ప్రజల భాగస్వామ్యంతో గ్రామ భద్రతకు మరింత పటిష్ట చర్యలు చేపట్టారు. ముధోల్ మండలం చింతకుంట గ్రామంలో ప్రజల సౌజన్యంతో ఏర్పాటు చేసిన 20 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన ఈ కెమెరాలతో ప్రధాన రహదారులు, ముఖ్య ప్రాంతాలు, గ్రామ ప్రవేశ--నిష్క్రమణ మార్గాలపై నిరంతర నిఘా కొనసాగనుంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "గ్రామ భద్రత -- మనందరి బాధ్యత" అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు చింతకుంట గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావడంఅభినందనీయమని తెలిపారు. నేరాలు, దొంగతనాలు, ప్రమాదాల దర్యాప్తులో సీసీ కెమెరాలుకీలకఆధారాలుగాఉపయోగపడతాయని పేర్కొన్నారు.ప్రజలసహకారం, పోలీసుల సమన్వయంతోనే సురక్షిత గ్రామాలను నిర్మించగలమని, ఇతర గ్రామాల ప్రజలు కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. చింతకుంట గ్రామం తీసుకున్న చర్యలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, సీఐ దీపక్, ఎస్ఐ ప్రదీప్, డబ్ల్యూఎస్ఐ పెర్సిస్, గ్రామ పెద్దలు, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతన్న కష్టానికి కరెంట్ కోతలే శాపమా?

- 24 గంటల విద్యుత్ ఇవ్వాలి..
- అన్నదాతను ఆదుకోవాలి!
- బి ఆర్ ఎస్ ముధోల్ నియోజకవర్గం సమన్వయ సమితి సభ్యులు లోలం శ్యాంసుందర్

లోకేశ్వరం :అక్టోబర్ 07:విజన్ ఆంధ్ర: లోకేశ్వరం:ముధోల్ నియోజకవర్గం లో రైతన్నకు ప్రకృతి కన్నా.. విద్యుత్ కోతలే పెద్ద సవాల్‌గా మారుతున్నాయనే ఆవేదన వ్యక్తమవుతోంది. పంటలు చేతికొచ్చే కీలక సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో అన్నదాతలు తీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారు. వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని రైతు ప్రతినిధులు డిమాండ్ చేశారు. రైతుల విద్యుత్ సమస్యలపై బి ఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటం వల్ల రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పంటలకు అవసరమైన సమయంలో కరెంట్ అందకపోతే పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కరెంట్ కోతలు,తక్కువ వోల్టేజీ, సరఫరాలో అంతరాయాలు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రైతులు పొలాల్లో రాత్రింబవళ్లు కష్టపడుతూ పంటలు సాగు చేస్తున్నారని,వారి కష్టానికి తగిన ఫలితం దక్కాలంటే విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.రైతుల సమస్యలను ప్రభుత్వం,విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించడంతో పాటు, విద్యుత్ అంతరాయాలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.



## అంగన్వాడీ టీచర్ల దరఖాస్తుల పరిశీలన రేపటి నుంచి సిడిపిఓ రాజశ్రీ

ముధోల్ : అక్టోబర్ 6 : విజన్ ఆంధ్ర : ముధోల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్ల ఖాళీల భర్తీకి వచ్చిన అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన గురువారం నుంచి ప్రారంభ మవుతుందని సీడీపీఓ రాజశ్రీ తెలిపారు. ముధోల్, తానూర్, లోకేశ్వరం, బాసర మండలాల్లోని 12 అంగన్వాడీ టీచర్ పోస్టులకు మొత్తం 262 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 8 నుంచి 14వ తేదీ వరకు ముధోల్ ఐసీడీఎస్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఆయా తేదీల్లో సంబంధిత గ్రామాల అభ్యర్థులు అసలు ధ్రువపత్రాలతో హాజరు కావాలని సీడీపీఓ రాజశ్రీ సూచించారు.

## అమ్మపల్లిలో భూముల రీసర్వేపై అవగాహన సదస్సు

**మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ**

మహబూబ్ నగర్ : జడ్చర్ల మండలం అమ్మపల్లి గ్రామంలో చేపట్టనున్న భూముల రీసర్వేపై నిర్వహించిన గ్రామసభ/అవగాహన సదస్సులో మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ ఎస్ఎల్ఆర్, జడ్చర్ల తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్, రెవెన్యూ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. రీసర్వేలో ఆధునిక రోవర్ సర్వే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భూములను ఖచ్చితంగా కొలవడంతో పాటు, భూముల హద్దులను నిర్ధారించడం జరుగుతుందని వివరించారు. రీసర్వే పూర్తయిన అనంతరం భూముల హద్దులను




స్పష్టంగా గుర్తించి, సంబంధిత భూయజమానులకు ల్యాండ్ పార్సెల్ మ్యాప్స్ (నక్షా) అందజేయడం జరుగుతుందని తెలిపారు. భూముల హద్దులు, రెవెన్యూ రికార్డులకు సంబంధించి భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, సమగ్రంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

రీసర్వే కార్యక్రమం సజావుగా, సమర్థవంతంగా పూర్తయ్యేందుకు గ్రామస్తులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# పంచాయతీ తాళం పగలగొట్టి దుకాణం తెరిచిన వైనం

దౌల్తాబాద్,అక్టోబర్ 7 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లో కిరాయి బకాయిల వ్యవహారం మరోసారి వివాదాస్పదంగా మారింది. కిరాయి బకాయిలు చెల్లించకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజగోపాల్ ఆధ్వర్యంలో సిబ్బంది సంబంధిత దుకాణానికి తాళం వేశారు. అయితే సదరు దుకాణదారు బకాయిలు చెల్లించకుండానే పంచాయతీ సిబ్బంది వేసిన తాళాన్ని పగలగొట్టి దుకాణాన్ని తెరిచినట్లు తెలిసింది. కాంప్లెక్స్‌లోని దుకాణాలకు సంబంధించి కొంతకాలంగా కిరాయి బకాయిలు పేరుకుపోయినట్లు గ్రామ పంచాయతీ వర్గాలు పేర్కొంటున్నాయి. బకాయిలు చెల్లించాలని పలుమార్లు సూచించినప్పటికీ స్పందన లేకపోవడంతో నిబంధనల ప్రకారం సంబంధిత దుకాణానికి పంచాయతీ సిబ్బంది తాళం వేసినట్లు సమాచారం. పంచాయతీ అధికారులు తీసుకున్న చర్యను



పట్టించుకోకుండా తాళం పగలగొట్టి దుకాణాన్ని తెరవడం

చర్చనీయాంశంగా మారింది.

**అధికారుల చర్యకు సవాల్?**

గ్రామ పంచాయతీ ఆధీనంలోని ఆస్తికి సంబంధించిన బకాయిల వసూళ్లలో భాగంగా అధికారులు తాళం వేసిన అనంతరం దానిని పగలగొట్టడం పంచాయతీ అధికారుల చర్యను ధిక్కరించినట్లుగా స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పంచాయతీ ఆస్తులకు సంబంధించిన నిబంధనలు, అద్దె ఒప్పందాలను ఉల్లంఘించినట్లయితే అధికారులు తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే దౌల్తాబాద్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహణ, కిరాయి బకాయిలు, దుకాణాల వినియోగంపై పలు సందర్భాల్లో చర్చ జరుగుతున్న నేపథ్యంలో తాజాగా తాళం పగలగొట్టిన ఘటన వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది. పంచాయతీకి రావాల్సిన కిరాయి బకాయిలను పూర్తిగా వసూలు చేసి, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎం.ఏ. లతీఫ్‌కు అవకాశం ఇవ్వాలి



భైంసా : అక్టోబర్ 07 : విజన్ ఆంధ్ర : భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఖాళీ కానున్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ లాల్ మియా స్పందించారు. చైర్మన్‌గా యువ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మంచిర్యాల జిల్లా మైనారిటీ విభాగం పరిశీలకుడు ఎం.ఏ. లతీఫ్‌కు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు.ఎం.ఏ. లతీఫ్ ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తూ, ముధోల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షలు, రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆయనకు మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పగించాలని సయ్యద్ లాల్ మియా విజ్ఞప్తి చేశారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు

**- ప్రమాదకర స్థితిలో ఉన్న వాటర్ ట్యాంక్ పక్కనే వార్డు కార్యాలయ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్‌తో స్థానిక ప్రజల్లో తీవ్ర భయాందోళనలు**

**- తక్షణమే 'స్ట్రక్చరల్ సేఫ్టీ ఆడిట్' నిర్వహించాలి: మాజీ ఎంపీపీ, కౌన్సిలర్ బేరా సత్యనారాయణ డిమాండ్.**

నస్పూర్ (మంచిర్యాల), అక్టోబర్ 7 (విజన్ ఆంధ్ర): నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 32వ డివిజన్, రామనగర్‌లో తిరుమల టాకీస్ ఎదురుగా ఉన్న వాటర్ ట్యాంక్ ప్రస్తుతం అత్యంత ప్రమాదకర స్థితిలో ఉందని, దాని పక్కనే వార్డు కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమేనని మాజీ ఎంపీపీ, 32వ డివిజన్ మాజీ కౌన్సిలర్ బేరా సత్యనారాయణ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాటర్ ట్యాంక్‌కు సంబంధించిన మెట్లు, కాంక్రీట్ నిర్మాణాలు, సపోర్టింగ్ పిల్లర్లలో స్పష్టమైన పగుళ్లు ఏర్పడి, ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరిందని తెలిపారు. ప్రతిరోజూ ప్రజలు, సిబ్బంది రాకపోకలు సాగించే వార్డు కార్యాలయాన్ని ఇలాంటి బలహీనమైన ట్యాంక్‌ను ఆనుకుని నిర్మించడం వల్ల భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే తీవ్ర ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ప్రజల ప్రాణ భద్రత కంటే ఏ నిర్మాణమూ, ఏ రాజకీయ ప్రయోజనమూ ముఖ్యం కాదని స్పష్టం చేస్తూ, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మరియు సంబంధిత అధికారులు వెంటనే క్రింది చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్ట్రక్చరల్ సేఫ్టీ ఆడిట్: వెంటనే నిపుణుల చేత వాటర్ ట్యాంక్‌కు స్ట్రక్చరల్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలి.

నిర్మాణాల నిలిపివేత: ట్యాంక్ సురక్షితమని సాంకేతిక నిపుణులు ధృవీకరించే వరకు వార్డు కార్యాలయ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలి.

అనుమతుల పరిశీలన: ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణానికి సాంకేతిక అనుమతులు, శాంక్షన్ ప్లాన్, భద్రతా నివేదికలు ఉన్నాయో లేదో స్పష్టం చేయాలి. ప్రమాద నివారణ చర్యలు: ప్రజలకు ప్రమాదం ఉన్నట్లు తేలితే ఆ ప్రాంతాన్ని వెంటనే ప్రమాదకర ప్రాంతం (డేంజర్ జోన్) గా గుర్తించి, తగిన భద్రతా చర్యలు చేపట్టాలి. తెలంగాణ మున్సిపాలిటీ చట్టం ప్రకారం మానవ ప్రాణాలకు ముప్పు కలిగించే ఏ నిర్మాణంపైనైనా చర్యలు తీసుకునే అధికారం అధికారులకు ఉందని గుర్తుచేశారు. రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, జరగకముందే అడ్డుకోవడమే బాధ్యత కలిగిన పాలన అని పేర్కొన్నారు. నిపుణుల నివేదిక వచ్చే వరకు ఎలాంటి నిర్మాణ పనులు కొనసాగించకూడదని హెచ్చరించారు.

## నాపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం..

**- విచారణకు సిద్ధం**

**శివన్నగూడ ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ బాలం నరసింహ**



నల్గొండ/ మర్రిగూడ:శివన్నగూడెం రైతు సేవా సహకార సంఘానికి సంబంధించి లావాదేవీలు,సిబ్బంది పర్మినెంట్, ఎరువుల సరఫరా తదితర అంశాలపై తనపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆ సంఘం చైర్మన్ బాలం నరసింహ ఖండించారు. బుధవారం నాడు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కేవలం రైతులకు సేవ చేయడానికే వచ్చానని స్పష్టం చేశారు. తనపై వస్తున్న నిరాధార ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాలని ఆయన కోరారు. ఈ విచారణకు తాను పూర్తిగా సహకరిస్తానని, నిరూపిస్తే దేనికైనా సిద్ధమని పేర్కొన్నారు. సంఘంలో జరిగిన ప్రతి పనిని డైరెక్టర్ల అందరి సమక్షంలో వారి తీర్మానాల మేరకే చేశామని,ఇందులో ఎలాంటి అవకతవకలకు తావులేదని ఆయన స్పష్టం చేశారు.

## చనిపోయి ఎనిమిదేళ్లు గడిచిన వికలాంగుల పింఛను తీసుకుంటున్నారు

**వెంటనే విచారణ చేపట్టి డబ్బులు రికవరీ చేసి చర్యలు తీసుకోవాలి మనుమడు:వరయోగుల వెంకటేశ్వర్లు స్వామి**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన వరయోగుల రామవ్వ అనే మహిళ తేదీ 13వతేదీ డిసెంబర్ 2018 రోజున మరణించినట్లు ఈమె పెద్ద మనువడు వరయోగుల వెంకటేశ్వర్లు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఈమె బతికున్నప్పుడు వికలాంగుల పింఛను నాలుగు వేల పదహారు 4,016 రూపాయలు వచ్చేవి. ఈమే చనిపోయి ఎనిమిదేళ్లు గడిచిన కూడా పింఛన్ డబ్బులు అకౌంట్ లో ఈ సంవత్సరంలో మే జూన్ దాకా పడ్డాయన్నారు. అ పింఛన్ డబ్బులను ఎవరు విడిపిస్తున్నారు అనేది తెలవాలని,ఆమె మృతిచెందిన పింఛన్ డబ్బులు తీసుకుంటున్నారంటే అధికారుల నిర్లక్ష్యమే కారణమా అని ప్రశ్నించారు. ఆమే పింఛన్ డబ్బులు దక్కన్ గ్రామీణ బ్యాంకులో పడుతున్నాయి. అది ఏటీఎం ద్వారా లేదా ఫోన్ పే ద్వారా ఎవరు విడిపిస్తున్నారు అనేది అధికారులు విచారణ చేయాలని ప్రభుత్వాన్ని మోసం చేసిన వారిపై చర్యలు తీసుకొని దొంగతనంగా తీసుకున్న డబ్బును రికవరీ చేయాలని కోరారు. ఇంకా అధికారులు సరైన విచారణ చేస్తే హుస్నాబాద్ పట్టణంలో ఇలాంటి ఎన్నో అక్రమాలు బయటపడతాయన్నారు.




పూర్తి ఆరోగ్యంగా ఉన్న వికలాంగుల పింఛను తీసుకుంటున్న వారు మరేందరో ఉన్నారు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నకిలీ వికలాంగులు కూడా దొంగ సదరం ధ్రువీకరణ పత్రాలతో పింఛన్ తీసుకుంటున్నారని ఆరోపణలు బలంగా ఉన్నాయి. అనుకోని చిన్నచిన్న ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఆసరాగా చూపించి సదరం ధ్రువీకరణ పత్రాలు తీసుకున్నారని ఇప్పుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్న వికలాంగ పింఛను తీసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటివారు హుస్నాబాద్ పట్టణంలో పింఛన్ తీసుకుంటున్న వాళ్ళు చాలామంది ఉన్నారని వారిపై అధికారులు సరైన విచారణ జరిపిస్తే, మెడికల్ టెస్టులు చేస్తే దొంగతనంగా వికలాంగుల పింఛన్ తీసుకుంటున్న వారి బండారం బయటపడుతుందని ప్రజలు కోరుతున్నారు.

# బీసీ-ఏ కోసం కదం తొక్కిన ముదిరాజులు

**- బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి చేర్చాలని డిమాండ్**

**- జిన్నారం తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ**

**- ఆర్ఐ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించిన ముదిరాజ్ నాయకులు**

జిన్నారం/ అక్టోబర్07 శుభోదయం న్యూస్‌లి: సంగారెడ్డి జిల్లా. పటాన్‌చెరు నియోజకవర్గంలోని జిన్నారం మండల ముదిరాజులు కదం తొక్కారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘాల నాయకులు, ప్రతినిధులు భారీగా తరలివచ్చి జిన్నారంలో ర్యాలీ నిర్వహించారు.

హక్కుల సాధన కోసం భారీ ప్రదర్శన:

జిన్నారం మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘాల నాయకులు, సభ్యులు ఒకచోట చేరి బీసీ-ఏ డిమాండ్‌పై నినదించారు. భారీ ర్యాలీగా జిన్నారం తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు. ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి చేర్చి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



అధికారులకు వినతిపత్రం:

ర్యాలీ అనంతరం ముదిరాజ్ నాయకులు జిన్నారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ముదిరాజుల ప్రధాన డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని కోరారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం:

ముదిరాజ్ నాయకులు సమర్పించిన వినతిపత్రంపై ఆర్ఐ శ్రీనివాస్ స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ముదిరాజుల డిమాండ్‌పై సంబంధిత అధికారులకు నివేదిస్తామని పేర్కొన్నారు.

నాయకుల పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ-ఏ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గుండ్లపల్లి శ్రీనివాస్, బాలు గారి నర్సింలు, ముదిరాజ్ సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అడ్వైజర్ రవి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గంగు రమేష్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ పోరాట సమితి మండల అధ్యక్షుడు సుంకరబోయిన మహేష్, నరసింగరావు, మల్లేష్, వీర్నాల సత్యనారాయణ, మాణిక్యం, బాలరాజ్, వెంకటేష్ వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబర్‌పేటను క్రైమ్, డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దాలి: ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



హైదరాబాద్, అక్టోబర్ 5: అంబర్‌పేట నియోజకవర్గాన్ని క్రైమ్, డ్రగ్స్ రహిత ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. బాగ్ అంబర్‌పేటలోని సాయిబాబానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో చోరీలు, ఇతర నేరాలను అరికట్టడంతో పాటు గంజాయి, డ్రగ్స్ ముఠాల కార్యకలాపాలపై నిఘా పెంచేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలో నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన డీ-కోర్ట్ సంస్థతో పాటు సీఐ కిరణ్‌కుమార్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# యువత పై డ్రగ్స్ ప్రభావం లఘు చిత్రం పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 7 :హుస్నాబాద్ నియోజకవర్గంలోని మంత్రి పోన్నం ప్రభాకర్ పర్యటనలో భాగంగా బుధవారం రోజున చిగురుమామిడి మండలం ములకనూరు గ్రామంలో జరిగిన సమావేశంలో తౌటు రాజు నిర్మాతగా మడుపు శ్రీనివాస్ దర్శకత్వంలో యువతపై డ్రగ్స్ ప్రభావం మరియు వాటిని నిర్మూలన మీద చిత్రీకరించిన లఘు చిత్రం ఒక్క అడుగు,,మరియు తెలంగాణలో బతుకమ్మ సంస్కృతి గూర్చి తెలిపే బతుకమ్మ తల్లి చిత్రల పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మాత నటులు తౌటు రాజు దర్శకుడు మడుపు శ్రీనివాస్,రోషిన్ రజాక్, అజయ్,మహేందర్ దేవేందర్ రెడ్డి మొదలగున వారు పాల్గొన్నారు, చిత్ర బృందానికి మంత్రిగారు అభినందనలు తెలిపారు

చిగురుమామిడి

మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ పర్యటనలో చిన్న ముల్కనూర్ గ్రామంలో జరిగిన సమావేశంలో తౌటు రాజు నిర్మాతగా మడుపు శ్రీనివాస్ దర్శకత్వంలో యువత పై డ్రగ్స్ ప్రభావం, వాటి నిర్మూలన మీద చిత్రీకరించిన లఘు చిత్రం ఒక్క అడుగు మరియు తెలంగాణలో బతుకమ్మ సంస్కృతి గూర్చి తెలిపే బతుకమ్మ తల్లి చిత్రాల పోస్టర్ ను మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో



నిర్మాత నటులు తౌటు రాజు దర్శకులు మడుపు శ్రీనివాస్ రోషన్ రజాక్ అజయ్ మహేందర్ దేవేందర్ రెడ్డి బోడిగే రాజు పిట్టల రమేష్ జాల రాములు మొదలగు నటులు కొండాపూర్ సర్పంచ్ మార్క రాజకుమార్ ఉప సర్పంచ్ బింగి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు చిత్ర బృందానికి మంత్రి అభినందనలు తెలిపారు.

# దేవాలయాల్లో ప్రతి హిందూ కులం నుండి ఒకరిని కమిటీ సభ్యునిగా తీసుకోవాలి



## విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు వరయోగుల మురళీధర్ స్వామి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 7 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఉన్న అన్ని దేవాలయాల్లో హిందువులకు చెందిన ప్రతి హిందూ కులం నుండి ఒకరిని ఆలయ కమిటీ సభ్యుడిగా తీసుకోవాలని పట్టణ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు వరయోగుల మురళీధర్ స్వామి ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రతి ఆలయంలో ధనిక పేద మధ్యతరగతి అని భేదం చూడకుండా హిందువులకు చెందిన ప్రతి కులం వ్యక్తిని ఆలయ కమిటీలో చేర్చాలని జిల్లా విశ్వహిందూ పరిషత్ కమిటీ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు దేవాలయాల కమిటీ చైర్మన్ లను కోరారు. ప్రతి సంవత్సరం ఒక్కొక్కరికి అవకాశం వచ్చేలా కమిటీలు వేయాలని పట్టణ విశ్వహిందూ పరిషత్ తరపున కోరారు. ఇలా చేస్తే హిందువుల ఐక్యత దేవాలయాల అభివృద్ధి ఎల్లవేళలా కొనసాగుతుందని తెలియజేశారు. త్వరలో హిందువులకు చెందిన ప్రతి కుల పెద్దమనిషిని కలిసి వారి కులానికి చెందిన ఒక్కొక్క పేరుని ఒక్కొక్క ఆలయానికి సూచించాలని కోరుతామన్నారు. ఈ విషయంలో ధనిక పేద మధ్యతరగతి అని భేదం లేకుండా ప్రతి హిందు కులానికి అవకాశం ఇవ్వాలని ఆలయాల నిర్వాహకులను కోరుతున్నామన్నారు.

# శివంపేట అభివృద్ధికి రూ.1.53 కోట్ల నిధులు





- రూ. 1.43 కోట్లతో కీలక రహదారుల అభివృద్ధి
- రూ. 10 లక్షలతో హైమాస్ట్ లైట్లు
- అంబేద్కర్ విగ్రహం నుంచి కుమ్మరివాడ వరకు.. హనుమాన్ ఆలయం నుంచి చర్చి వరకు సీసీ రోడ్లు

చౌటకూర్, : చౌటకూర్ మండల పరిధిలోని శివంపేట గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం రూ. 1.53 కోట్ల నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవతో మంజూరైన ఈ నిధులతో గ్రామంలో కీలక మౌలిక వసతుల పనులు చేపట్టనున్నారు. ప్రధానంగా రహదారుల అభివృద్ధితో పాటు రాత్రివేళల్లో ప్రజలకు మెరుగైన వెలుతురు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నారు.

రూ. 1.43 కోట్లతో సీసీ రోడ్లు

మంజూరైన నిధుల్లో రూ. 1.43 కోట్లను ప్రధాన రహదారుల అభివృద్ధికి కేటాయించారు. ఇందులో భాగంగా అంబేద్కర్ విగ్రహం నుంచి కుమ్మరివాడ వరకు, హనుమాన్ దేవాలయం నుంచి చర్చి వరకు ఉన్న రహదారులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయనున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో రహదారులపై ఏర్పడే ఇబ్బందులు తగ్గనున్నాయి.

రూ. 10 లక్షలతో హైమాస్ట్ లైట్లు

గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ప్రజలకు మెరుగైన వెలుతురు అందించేందుకు రూ. 10 లక్షలతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతో రాత్రివేళల్లో రాకపోకలు సాగించే ప్రజలకు ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రధాన ప్రాంతాల్లో వెలుతురు సౌకర్యం మెరుగుపడనుంది.

ఇప్పటికే అభివృద్ధి పనులు

శివంపేటలో గత కొంతకాలంగా పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. హెచ్ఎండీఏ నిధులతో 250 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు 450 మీటర్ల అండర్ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయి. గ్రామ పంచాయతీ సొంత నిధులతో సుమారు కిలోమీటరు మేర అండర్ డ్రైనేజీ పనులు కూడా చేపట్టి పూర్తి చేశారు. అండర్ డ్రైనేజీ పనులతో మురుగునీటి సమస్యకు కొంతమేర పరిష్కారం లభించడంతో పాటు గ్రామంలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడుతున్నాయి. ఇప్పటికే చేపట్టిన పనులకు కొనసాగింపుగా తాజాగా రూ. 1.53 కోట్ల నిధులు మంజూరు కావడంతో గ్రామంలో అభివృద్ధి పనులు మరింత వేగం పుంజుకోనున్నాయి.

మంత్రికి సర్పంచ్ కృతజ్ఞతలు

శివంపేట గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు గ్రామ సర్పంచ్ సంధ్యారాణి మల్లికార్జున్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం కోరిన వెంటనే నిధులు మంజూరు చేయడం పట్ల ఆమె ధన్యవాదాలు తెలిపారు. తాజా నిధులతో ప్రధాన రహదారుల అభివృద్ధి, హైమాస్ట్ లైట్ల ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. హెచ్ఎండీఏ, గ్రామ పంచాయతీ నిధులతో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామని, ప్రస్తుతం మంజూరైన నిధులతో మరిన్ని మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.

గ్రామస్తుల్లో హర్షం

శివంపేటకు భారీగా నిధులు మంజూరు కావడం, ప్రధాన రహదారుల అభివృద్ధి, హైమాస్ట్ లైట్ల ఏర్పాటు చేయనుండటంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రహదారుల పనులు పూర్తయితే గ్రామంలోని పలు ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని వారు పేర్కొన్నారు. రహదారులు, అండర్ డ్రైనేజీ, విద్యుత్ వెలుతురు వంటి మౌలిక వసతుల అభివృద్ధితో శివంపేట మరింత ప్రగతి సాధించనుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# చిట్యాల్ భోరి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

## ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ రూరల్: చిట్యాల్ భోరి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. గ్రామంలో రహదారులు, వంతెనలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

చిట్యాల్ భోరిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించారు. అనంతరం విలేజ్ ఆర్గనైజేషన్ (వూ) భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ పట్టణానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ చిట్యాల్ భోరి గ్రామానికి సరైన రహదారి సౌకర్యం, మౌలిక వసతులు పూర్తిస్థాయిలో లేకపోవడం బాధాకరమన్నారు. గ్రామ అభివృద్ధి కోసం పలు రహదారులు, వంతెనల నిర్మాణానికి సుమారు రూ. 20 కోట్ల విలువైన ప్రతిపాదనలు సిద్ధం చేశామని, సంబంధిత పనులు రానున్న రోజుల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. గ్రామంలోని పాఠశాల భవన నిర్మాణానికి రూ. 80 లక్షలు, ఒక కల్వర్టు నిర్మాణానికి సుమారు రూ. 50 లక్షలు కేటాయించి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యుత్, గ్యాస్ కనెక్షన్లు, రహదారులు తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ చిట్యాల్ భోరిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు దయాకర్, చిట్యాల్ భోరి సర్పంచ్ లక్ష్మి వసంత్, కార్తీక్ దత్తు, లోహార సర్పంచ్ వాసు, రఘుపతి, ముకుంద తదితరులు పాల్గొన్నారు.





## 7వ వార్డు బతుకమ్మ ఘాట్‌ను పరిశీలించిన చైర్‌పర్సన్ దావ స్వాతి-రమేష్‌బాబు

బెల్లంపల్లి అక్టోబర్ 7 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి స్థానిక నాయకులతో కలిసి 7వ వార్డులోని బతుకమ్మ ఘాట్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఘాట్ పరిసరాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులు, మహిళలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. ఘాట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన మౌలిక వసతులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. బతుకమ్మ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని చైర్‌పర్సన్ సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి వార్షిక ఫీజు చెల్లించిన దాత



ముధోల్ : అక్టోబర్ 07 : విజన్ ఆంధ్ర : శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలు నైతిక విలువలు, క్రమశిక్షణ, సాంస్కృతి, సంప్రదాయాలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యార్థులు, సింగిల్ పేరెంట్ పిల్లలు దాతల సహకారంతో విద్యను కొనసాగిస్తున్నారు. ముధోల్ శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో 3వ తరగతి చదువుతున్న సింగిల్ పేరెంట్ విద్యార్థిని కనకాపురం రాజశ్రీకి సంబంధించిన వార్షిక పాఠశాల ఫీజును ఇడపోల్ల సాయి చెల్లించి దాతృత్వాన్ని చాటుకున్నారు. విద్యార్థిని చదువుకు తనవంతు సహకారం అందించిన సాయికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది.

# బోరిగాంలో పొలం బాట కార్యక్రమం

## రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

ముధోల్:07అక్టోబర్:విజన్ ఆంధ్ర : ఎల్‌నినో పరిస్థితుల కారణంగా నేలలో నీటి వనరులు తగ్గిపోతున్న నేపథ్యంలో రైతులు పంటల వైవిధ్యీకరణపై దృష్టి సాధించాలని ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఆకుల దినేష్ అన్నారు. బుధవారం మండలంలోని బోరిగాం గ్రామంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎల్ ని నో దృష్ట్యా నీటి లభ్యతను ఉంచు కుని తక్కువ నీటితో రబీ లో ఆరు తడి పంటల ఎంపిక, యజమాన్య పద్ధతుల పై రైతులకు తెలియజేశారు. కంది పంటలు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై వివరించారు. ముఖ్యంగా పొద్దుతిరుగుడు, జొన్న, సజ్జలు, వివిధ పప్పుధాన్యాల సాగు ను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. సోయాబీన్ ఋబీ-34 విత్తనాల నిల్వ, నాణ్యత పరీక్షణ పై రైతులకు పలు సూచనలు చేశా రు. పంటల తెగుళ్ల నివారణకు ట్రైకోడెర్మా విత్తన



శుద్ధి వినియోగం గురించి తెలియజేశారు. విత్తనా లను సరైన పద్ధతిలో నిల్వ చేయ డం ద్వారా వాటి నాణ్యతను కాపా డుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికా రి రచన, ఏఈవోలు, రైతులు, పాల్గొ న్నారు.

# రాహుల్ ప్రియాంక అరెస్టు నిరసిస్తూ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన

- సీఈసీ జ్ఞానేశ్వర్ వెంటనే రాజీనామా చేయాలి
- బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 7 : రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీల అరెస్టును నిరసిస్తూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.

మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి ఆందోళన మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తూ అక్కడే బైటాయించారు. ఓటరు సవరణ ప్రక్రియను పేరుతో ఎన్నికలను అపహాస్యం చేశారని ,సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ బీజేపీ ఏజెంట్ లాగ వ్యవహరిస్తూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరిస్తున్నారన్నారు.

జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుత నిరసన తెలుపుతున్న లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి సభ్యుల అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం



అని న మంత్రి విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నామని,అదే విధంగా ఈరోజు మరోసారి రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతున్న పరిస్థితుల్లో వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం ప్రజల విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉందని,కానీ ఎన్నికల ప్రక్రియలో ఓట్ల తొలగింపు, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక సందర్భాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని, ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరిందన్నారు. అయినప్పటికీ దేశవ్యాప్తంగా ఓట్ల తొలగింపు జరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని,ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు "ఓటు బచావో - దేశ్ బచావో" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారన్నారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గే , కేసీ వేణుగోపాల్ తదితర నాయకులను అరెస్ట్ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ పద్మ,ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ గ్రామీణ అధ్యక్షులు వద్దేపల్లి వెంకటరమణ, వెన్నరాజు,కాంగ్రెస్ కౌన్సిలర్లు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకూ న్యాయం చేయాలి!

**రూ.5 వేల పరిమితిని పెంచాలని విప్లవ కార్మిక సంఘాలు డిమాండ్....**

బెల్లంపల్లి, అక్టోబరు 7 విజన్ ఆంధ్ర : సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటాను గణనీయంగా పెంచి చెల్లించాలని విప్లవ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. గతేడాది ఒక్కో కార్మికుడికి చెల్లించిన రూ.5 వేలనే ఈ ఏడాది కూడా కొనసాగించకుండా, పెరిగిన నిత్యావసరాల ధరలు, జీవన వ్యయం, కుటుంబ అవసరాలను పరిగణనలోకి తీసుకుని మెరుగైన మొత్తాన్ని ప్రకటించాలని కోరాయి.

సింగరేణి బొగ్గు ఉత్పత్తి, రవాణా, గనుల నిర్వహణ తదితర పనుల్లో కాంట్రాక్టు కార్మికులు కీలకంగా పనిచేస్తున్నారని సంఘాల నాయకులు తెలిపారు. వారి శ్రమ కూడా సంస్థ ఉత్పత్తి, లాభాల్లో భాగమేనని పేర్కొన్నారు. అలాంటప్పుడు లాభాల వాటా చెల్లింపులో కాంట్రాక్టు కార్మికులను విస్మరించడం సరికాదన్నారు.

ధరలు పెరిగినా.. వాటా అదేనా?

నిత్యావసర సరుకులు, కూరగాయలు, విద్య, వైద్యం, రవాణా తదితర ఖర్చులు పెరగడంతో కార్మిక కుటుంబాలపై ఆర్థిక భారం పెరిగిందని నాయకులు తెలిపారు. గతేడాది రూ.5 వేలుగా నిర్ణయించిన లాభాల వాటాను యథాతథంగా కొనసాగిస్తే ప్రస్తుత జీవన వ్యయానికి అది సరిపోదన్నారు. సింగరేణి లాభాలు, పెరిగిన ధరలు, కార్మికుల శ్రమను పరిగణనలోకి తీసుకుని ఈసారి లాభాల వాటాను గణనీయంగా పెంచాలని డిమాండ్ చేశారు.



శ్రమకు తగ్గ ప్రతిఫలం ఇవ్వాలి

సింగరేణి లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించి వారికి న్యాయమైన వాటా కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. గతేడాది రూ.5 వేలు చెల్లించారనే కారణంతో ఈ ఏడాది కూడా అదే మొత్తానికి పరిమితం చేయకుండా, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మెరుగైన లాభాల వాటాను ప్రకటించాలని కోరారు.

కాంట్రాక్టు కార్మికుల డిమాండ్‌పై సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని విప్లవ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టీ. మణిరామ్ సింగ్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్, శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. పోషమల్లు, కాంట్రాక్టు కార్మికులు లక్ష్మి, కృష్ణవేణి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై మంత్రి తుమ్మలతో భోంస్లే నారాయణ్ రావు పటేల్ భేటీ



భైంసా : అక్టోబర్ 07 : విజన్ ఆంధ్ర : ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భోంస్లే నారాయణ్ రావు పటేల్ తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పత్తి, సోయా పంటల సాగు పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రానున్న రబీ సీజన్‌కు అవసరమైన విత్తనాలు, యూరియా, ఇతర ఎరువులను ముందుగానే అందుబాటులో ఉంచాలని కోరారు. భైంసా మార్కెట్ కమిటీ, సహకార సంఘాలకు సంబంధించిన పలు అంశాలపై కూడా చర్చించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు.

## మెనూకు పంగనామం.!?

**- కలెక్టర్ ఆదేశాలున్న "డోంట్ కేర్ "..**

కుకునూరుపల్లి, అక్టోబర్ 07,విజన్ ఆంధ్ర : మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ హైమావతి ఎంతో కృషి చేస్తున్నప్పటికి మండల పరిధిలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు తీరు మార్చుకోవడం లేదు. మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక పాఠశాలలో బుధవారం మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించకపోవడం గమనార్హం. బుధవారం మెనూ ప్రకారం మిక్సిడ్ వెజిటబుల్ కర్రీ, గుడ్డు, పప్పు వడ్డించాలి.. కానీ పప్పు బదులు పచ్చి పులుసు పెట్టి మమా అనిపించే ప్రయత్నం చేశారు. ఈ విషయమై మండల విద్యాధికారిని ఫోన్ లో వివరణ అడిగే ప్రయత్నం చేయగ వారు అందుబాటులోకి రాలేదు.

## హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐగా స్వప్న

**- పదోన్నతిపై తాండూర్‌కు బదిలీ..**

బెల్లంపల్లి అక్టోబర్ 7 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్. స్వప్న ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. పదోన్నతి అనంతరం తాండూర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా 1 టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఆమెను శాలువా, పూలమాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. విధి నిర్వహణలో స్వప్న అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఐ డి. రామకృష్ణారావుతో పాటు ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## కిరాయిల పెంపు డిమాండ్..

బెల్లంపల్లి అక్టోబర్ 7 విజన్ ఆంధ్ర : పెరుగుతున్న నిత్యావసర ధరలు, డీజిల్, వాహనాల నిర్వహణ ఖర్చులకు అనుగుణంగా ట్రాలీ కిరాయిలు పెంచాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి ట్రాలీ యూనియన్ పిలుపు మేరకు బుధవారం పట్టణంలో టాటా ఏస్, మినీ ట్రాలీ డ్రైవర్–ఓనర్లు బంద్ పాటించారు. పాత కిరాయిలతో వాహనాలు నడుపుతూ కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని యూనియన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ట్రాలీల కొత్త కిరాయి రేట్లను నిర్ణయించినట్లు తెలిపారు.

మినీ ట్రాలీ లోకల్ ట్రిప్ కిరాయిని రూ.250 నుంచి రూ.300కు, పెద్ద బండి కిరాయిని రూ.400 నుంచి రూ.500కు, పెద్ద గూడ్స్ బండి కిరాయిని రూ.800 నుంచి రూ.1,000కు పెంచినట్లు వెల్లడించారు. వాహనాల నిర్వహణ, ఇంధనం, నిత్యావసర వస్తువుల

**బెల్లంపల్లిలో టాటా ఏస్, మినీ ట్రాలీల బంద్!**

ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఈ మేరకు కిరాయిలను పెంచడం అనివార్యమైందని పేర్కొన్నారు. మరోవైపు ప్యాసింజర్ ఆటోల్లో గూడ్స్ తరలించడం వల్ల తమ ఉపాధి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్యాసింజర్ ఆటోల్లో సరుకుల రవాణాను ప్రోత్సహించకుండా తమ జీవనోపాధికి సహకరించాలని ప్రజలను కోరారు.

యూనియన్ నిర్ణయించిన కొత్త కిరాయి రేట్లకు ప్రజలు సహకరించాలని, తమ కుటుంబాల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని అర్థం చేసుకోవాలని ట్రాలీ డ్రైవర్–ఓనర్లు విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో యూనియన్ సభ్యులు అంజన్న, రవికుమార్, శేఖర్, రాకేష్, సంతోష్, రాజు, సత్తి, రమేష్, నరేందర్, రాజేష్, అంజి, అమ్జద్‌ఖాన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులను ఆదుకోండి- పక్కా షెడ్లను నిర్మించాలని డిమాండ్

భూపాలపల్లి అక్టోబర్ 07 (విజన్ ఆంధ్ర ) పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో చిరువ్యాపారులు 40 మంది 1995సం॥ నుండి నేటి వరకు గత 31సం॥లుగా చిరువ్యాపారాలు చేసుకుంటూ కుటుంబ పోషణ చేసుకుంటూ జీవనంకొనసాగిస్తున్నారు.గత నెల రోజుల క్రితం పట్టణాభివృద్ధిలో భాగంగా రోడ్ వెడల్పు అంబేద్కర్ సెంటర్ అభివృద్ధి కొరకు స్థానిక ఎం.ఎల్.ఎ గండ్ర సత్యనారాయణ రావు మరియు మున్సిపల్ చైర్మెన్ బుర్ర కొమురయ్య గౌడ్ చిరు వ్యాపారులందరిని 40 మందిని పిలిచి అంబేద్కర్ సెంటర్లో ఉన్న మీ యొక్క షెడ్డును తొలగించండి అంబేద్కర్ సెంటర్ అభివృద్ధికి సహకరించండని వారు కోరడం జరిగింది.

తొలగించిన ఎడల మీ కోరిక మేరకు రోడ్డు పోను మిగిలిన ఇదే స్థలం దగ్గరలో పక్కా చిరువ్యాపార సముదాయం నిర్మించుటకొరకు అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగినది.

ఎం.ఎల్.ఎ , మున్సిపల్ చైర్మెన్ మరియు మున్సిపల్ వారి పిలుపుమేరకు వారి మీద నమ్మకంతో షెడ్లను తొలగించుకోవడం జరిగినది. అంబేద్కర్ సెంటర్ దగ్గరలోనే చిరువ్యాపారాలు చేసుకొనుటకు పక్కా



షెడ్లు నిర్మించుకొనుటకు దసరా తర్వాత ముగ్గుపోసి ఇస్తామని ఆ తర్వాత పట్టా మరియు ఇంటినెంబర్ కేటాయిస్తామని హామీని ఇవ్వడం జరిగింది. మాట ప్రకారం నెరవేరుస్తారనే పూర్తి నమ్మకం, ఎం.ఎల్.ఎ గండ్ర సత్యనారాయణ మీద ఉన్నది. కావున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తు వారికి ఇచ్చిన మాట ప్రకారం మాకు చిరు వ్యాపారం చేసుకొనుటకు పక్కా, షెడ్డు ను నిర్మించి ఇంటి నంబర్ కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరుచున్నారు.

ఈ సమావేశంలో పెరుమాండ్ల తిరుపతిగౌడ్, బెజ్జాల లక్ష్మయ్య, గందు శ్రీధర్, సాద రాజు, మీసాల రంజిత్ కుమార్, మారెల్ల కుమార్, ఎం.డి. సాహెబ్ అలీ, రాథోడ్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోసం రైతన్నలు వడ్డేపల్లి సిరిపురం సబ్ స్టేషన్ వద్ద ఆందోళన



విజన్ ఆంధ్ర హత్నూర : కరెంటు కోసం రైతన్నలు హత్నూర మండలంలోని వడ్డేపల్లి సిరిపురం సబ్స్టేషన్ల వద్ద ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా పలు రైతులు మాట్లాడుతూ వంటలకు ప్రభుత్వం ఇస్తున్న విద్యుత్తు లో వోల్టేజ్ సమస్యలతో బోరు మోటార్లు తరచు కాలిపోతున్నాయని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు కరెంటును లో వోల్టేజ్ గా ఇస్తుండడంతో బోరు మోటార్లు కాలిపోయి నష్టపోతున్నామని రైతులు మండిపడ్డారు ప్రభుత్వం ఓవైపు వ్యవసాయానికి 12 గంటల విద్యుత్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ క్షేత్ర స్థాయిలో కేవలం మూడు నాలుగు గంటల విద్యుత్తు మాత్రమే వస్తుందని రైతులు ఆరోపించారు గత ప్రభుత్వంలో ఏనాడూ ఇంతటి దుస్థితి ఎదురు కాలేదని రైతులు ప్రభుత్వంపై మండిపడ్డారు పంట సాగు చేసిన నాటి నుండి రైతన్నలకు ఇబ్బందులు గురి చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా తమకు సకాలంలో విద్యుత్తు ఇచ్చే విధంగా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చింతలచెరువు వడ్డేపల్లి తెల్ల రాళ్ల తండా కోనంపేట రైతులు పాల్గొన్నారు

# ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్



జన్నారం, అక్టోబర్ 07 (విజన్ ఆంధ్ర) : ఆన్ లైన్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జన్నారం ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ సూచించా రు. బుధవారం రోజున మండలకేంద్రంలోని ఐటీఐ కళాశాల విద్యార్థులకు పోలీసులు సైబర్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ఆన్‌లైన్ మో సాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ సోషల్ మీడియా ఖాతాలు, ఫేక్ జాబ్ ఆఫర్లు అదేవిధంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల విద్యా ర్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఓటిపి, ఏటీఎం పిన్, సివివి, యూపీఐ, పిన్ బ్యాం కు ఖాతా వివరాలు, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. తెలియని లింకులు, ఏపీకే ఫైల్స్, అనుమానాస్పద యాప్‌ల ను డౌన్‌లోడ్ చేయకూడదని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, వదంతులను నిర్ధారణ లే కుండా ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని సూచించా రు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి, జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వా రా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించా రు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సి బ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లి ఆరోగ్యం – బిడ్డ భవిష్యత్తుకు పునాది"

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లీ పాల వరహోత్సవాలు

**- నారాయణఖేడ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఘనంగా 9వ పోషణ మాస కార్యక్రమం**

**- గర్భిణీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాల నిర్వహణ**

నారాయణఖేడ్ అక్టోబర్ 07 (విజన్ ఆంధ్ర ): నారాయణఖేడ్ నియోజకవర్గంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం (×జఱూ) నారాయణఖేడ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 9వ పోషణ మాస కార్యక్రమంలో భాగంగా విస్తృత స్థాయి పోషణ అవగాహన కార్యక్రమాన్ని జూకల్ శివారులోని కన్వెన్షన్ హాల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులకు సమతుల్య ఆహారం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ, చిన్నారుల ఎదుగుదల తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

### పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణఖేడ్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీ నగేష్ కుమార్ షెట్కార్ గారు మాట్లాడుతూ, ప్రతి కుటుంబంలో పోషకాహారంపై అవగాహన ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు అవసరమైన పోషకాహారాన్ని అందించడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు.

గర్భధారణ సమయంలో తల్లులు వైద్యుల సూచనల మేరకు పౌష్టికాహారం తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, పాలు, గుడ్లు, పండ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు తొలి సంవత్సరాల్లో అందించే పోషకాహారం అత్యంత కీలకమని తెలిపారు.

పోషణ మాస కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పోషకాహారం, ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై నిరంతరం అవగాహన కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.

### -గర్భిణీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: జిల్లా సంక్షేమ అధికారి

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి కె. లలిత కుమారి గారు మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భధారణ సమయంలో వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు, అవసరమైన టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. గర్భిణీలకు ఐరన్, ఫోలిక్ యాసిడ్, కాల్షియం వంటి అవసరమైన పోషకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని, అందువల్ల గర్భిణీ దశ నుంచే తల్లి, బిడ్డ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని వివరించారు.

అలాగే చిన్నారులకు వయస్సుకు అనుగుణంగా సమతుల్య ఆహారం అందించడం, క్రమం తప్పకుండా టీకాలు వేయించడం, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల బరువు, ఎదుగుదలను పర్యవేక్షించడం వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

### అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషణపై అవగాహన

ICDS నారాయణఖేడ్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. పిల్లలలో పోషకాహార లోపాన్ని నివారించేందుకు తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించి, వారికి ఆరోగ్యం మరియు పోషకాహారంపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా విద్యాభ్యాసానికి తొలి అడుగుగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.

### ఆరోగ్యం –– పోషణ –– విద్యపై సమగ్ర అవగాహన

పోషణ మాస కార్యక్రమం కేవలం ఆహారానికి మాత్రమే పరిమితం కాకుండా ఆరోగ్యం, పరిశుభ్రత, టీకాలు, తల్లి–శిశు సంరక్షణ, బాలల ఎదుగుదల, విద్య మరియు మహిళా సాధికారత వంటి అనేక అంశాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనలను పాటించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, పరిశుభ్రమైన నీటిని వినియోగించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

అదేవిధంగా చిన్నారులకు సరైన సమయంలో అన్నప్రాసన చేయడం, వయస్సుకు అనుగుణంగా పోషకాహారం అందించడం, టీకాలు వేయించడం, పిల్లల ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించడం వంటి విషయాలను తల్లిదండ్రులకు వివరించారు.

ఈ కార్యక్రమం ద్వారా "పోషకాహారం – ఆరోగ్యకరమైన తల్లి – ఆరోగ్యకరమైన శిశువు – ఆరోగ్యకరమైన కుటుంబం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

ఈ కార్యక్రమంలో ICDS నారాయణఖేడ్ ప్రాజెక్టు జఘూా శ్రీమతి ఎన్. సుజాత గారు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తరణి గారు, అంగన్వాడీ సూపర్వైజర్లు జమున గారు, ప్రమీల , బ్యూలా దేవిడ్ , మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ విశాల, ఐఇజుఔ సిబ్బంది నర్సింలు , పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ నివర్తి , అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, పోషకాహార అవసరాలు మరియు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. పోషణ మాస కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేశారు.

తల్లి ఆరోగ్యం –– బిడ్డ భవిష్యత్తుకు పునాది.

పోషకాహారం –– ఆరోగ్యకరమైన సమాజానికి బలం.



# హుస్నాబాద్ నియోజకవర్గంలో కరెంటు కోతలతో అల్లాడుతున్న రైతాంగం

**➜ కరెంటు కోతలతో పంటలు పొలాలు ఎండిపోతున్నాయి**

**➜ ఇప్పటికైనా కరెంటు సరఫరా చేయాలి రైతుల ఆవేదన**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్, కోహెడ అక్కన్నపేట మండలాల్లో నాణ్యమైన కరెంటు రోజుకు 8 నుంచి 10 గంటలు కూడా అందడం లేదని కరెంటు కోతలతో హుస్నాబాద్ నియోజకవర్గ రైతాంగం అల్లాడుతున్నదని,రైతులకు కరెంటు కష్టాలు తప్పట్లేదని పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మండలాల్లో పలువురు రైతులు కాంగ్రెస్ పాలనలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రైతులకు ఉచిత నాణ్యమైన 24 గంటల కరెంటు ఇచ్చి వ్యవసాయాన్ని పండగలా చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఈరోజు కనీసం 8 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్ కోహెడ అక్కన్నపేట మండలాల్లో రోజుకి 20 నుంచి 30 సార్లు కరెంట్ ట్రిప్ అవుతుందని దీంతో నాణ్యమైన కరెంటు సరఫరా కావడం లేదని అంతేకాకుండా మోటర్లు కూడా కాలిపోతున్నాయని, దీంతో ఆర్థికంగా కూడా నష్టపోతున్నామని పంటలు ఎండిపోతున్నాయని రైతులు వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ రంగాల్లో నష్టపరుస్తూ తెలంగాణ రైతులకు వ్యవసాయ రంగానికి నాణ్యమైన కరెంటు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులతో చెలగాటమాడుతున్నదన్నారు. వ్యవసాయ బావుల వద్ద స్టార్టర్లు కాలుతున్నాయి, మోటర్లు కాలుతున్నాయి, పొలాలు బీడువాడుతున్నాయని ,కరెంటు సకాలంలో రాక రైతులు అల్లాడుతున్నారన్నారు. ఎండిపోయిన పొలాలతో రైతులు కన్నీరు కారుస్తున్నారని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వెంటనే కళ్ళు తెరిచి రైతులకు వ్యవసాయానికి సరిపడా కరెంటును సరఫరా చేయాలని రైతులు కోరారు. వ్యవసాయ పంటలు ఎండిపోతున్నాయని రైతులకు నాణ్యమైన కరెంటు అందించాలని లేదంటే ప్రజలు తిరగబడతారని, రైతుల పక్షాన పోరాడుతామని ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్ బిఎస్పి నాయకులు హెచ్చరించారు.

---

## బతుకమ్మ--దసరా పర్వదినాల సందర్భంగా సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో

# ఘనంగా వస్త్రాల పంపిణీ



లింగాల గణపురం అక్టోబర్ 7 (విజన్ ఆంధ్ర) : జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ పంచాయతీ ఆవరణలో బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ నర్సింగ రామకృష్ణ నూతన వస్త్రాలను దసరా కానుకగా పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను అభినందిస్తూ పండుగ సందర్భంగా వారికి వస్త్రాలు అందజేయడం సంతోషంగా ఉందని సర్పంచ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డు సభ్యులు వేల్పుల శోభారాణి, గొరిగే సందీప్, కత్తి శ్రీవాణి, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల విల్సన్, వంగ సతీష్, బండారి మమత అశోక్, బత్తిని వేణు, గొరిగే సాయిలు, కొమ్మురాజుల రేణుక కొమ్మురయ్య, తాంద్ర భారత్, నాయకులు కొత్తకొండ గంగాధర్, గ్రామ పంచాయతీ కారోబార్ చెరుకు అజయ్, మొగుళ్లగొని మహేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోసం ఎదురుచూపులు.. ఎండుతున్న పంటలు

**- రైతు కన్నీళ్లకు కరెంట్ కోతలే కారణమా?**

**-త్రీ ఫేస్ విద్యుత్ అంతరాయాలతో ఎండుతున్న పంటలు**



దౌల్తాబాద్,అక్టోబర్ 7(విజన్ ఆంధ్ర): త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో పంటలకు సకాలంలో నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు దుబాషి భాస్కర్ చందాయిపేట, చెట్ల నర్సంపల్లి శివారులో ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. బోరు మోటార్లపైనే ఆధారపడిన ఆయనకు విద్యుత్ కోతలతో పంటకు నీరు పెట్టడం కష్టంగా మారింది. పంటకు కీలక దశలో నీరందక పొలంలో నేల నెర్రెలు బారుతోందని భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీలతో పాటు కౌలు రూపంలో భారీగా పెట్టుబడి పెట్టినట్లు తెలిపాడు. పంట దెబ్బతింటే పెట్టుబడితోపాటు కౌలు భారం కూడా మిగిలిపోతుందని వాపోయాడు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి విద్యుత్ సమస్యను పరిష్కరించి పంటలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# బాహ్య మూల్యాంకనంతో విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన



దౌల్తాబాద్,అక్టోబర్ 7(విజన్ ఆంధ్ర): విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించేందుకే బాహ్య మూల్యాంకనాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా డీసీఈబీ చైర్మన్ చక్రపాణి తెలిపారు. బుధవారం దౌల్తాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బాహ్య మూల్యాంకన కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. 9వ తరగతి సమ్మేటివ్ అసెస్మెంట్ 1 పరీక్షల సామాజిక శాస్త్రం జవాబు పత్రాల మూల్యాంకనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా మూల్యాంకనం చేపట్టాలని సూచించారు. మండలంలోని ఆరు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలు, కేజీబీవీ, ఆదర్శ పాఠశాల విద్యార్థుల జవాబు పత్రాలను మూల్యాంకనం చేస్తున్నట్లు ఎంఈవో గజ్జెల కనకరాజు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరేశం, రవీందర్, జంపన్న, దశరథం, రాజు, రమాదేవి, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు కృతజ్ఞతగా ఘనంగా సేవా జ్యోతి యాత్ర

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 7 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సేవా జ్యోతి ప్రోగ్రాం బాధ్యులు బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సహచర బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సేవా జ్యోతి బైక్ ర్యాలీని ప్రారంభించారు. హుస్నాబాద్ నుండి సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండ భూదేవి గార్డెన్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన సేవా జ్యోతి జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిర్వహించిన సేవా జ్యోతి ర్యాలీలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సేవా సంకల్ప అభియాన్ జిల్లా కన్వీనర్ ఖమ్మం వెంకటేశం, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృథ్వీరాజ్, రాష్ట్ర నాయకులు లక్కిరెడ్డి తిరుమల రెడ్డి, తోట స్వరూప, హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ,







చిగురుమామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి, బిందెవరపల్లి మండలాల బీజేపీ అధ్యక్షులు బుక్యా సంపత్ నాయక్,రామంచ మహేందర్ రెడ్డి, జాలిగం రమేష్, పోలోజు సంతోష్, దంచానల శ్రీనివాస్, మంతుర్తి శ్రీకాంత్, శ్రీరామోజు శ్రీనివాస్ తో పాటు వివిధ రాష్ట్ర, జిల్లా బాధ్యతల్లో ఉన్న నాయకులు గుగులోతు తిరుపతి నాయక్, తక్కళ్లపల్లి సంపత్ రావు, లకావత్ శారద, మెడబోయిన స్వరూప, బానాల జయలక్ష్మి, షణ్ముఖి, వెల్దండి రాజేంద్రప్రసాద్, బొల్లి శ్రీనివాస్, పిల్లి నర్సయ్య, మదన్మోహన్ రెడ్డి, జనగామ వేణుగోపాల్ రావు, తోట సమ్మయ్య, తగురం లక్ష్మణ్, మ్యాకాల సురేందర్ రెడ్డి, కాతాం రాజశేఖర్ రెడ్డి, నాగు అజయ్, కంది సత్యనారాయణ రెడ్డి, బైరం అనిల్, మడక రవికుమార్, భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు ఆయా మండలాల ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని సేవా జ్యోతి యాత్రను విజయవంతం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ స్ఫూర్తితో వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలన్నారు.



## రింగ్ రోడ్డు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

### - టిఆర్ఎస్ నేత సిలివేరి ఇంద్ర గౌడ్ డిమాండ్

గజ్వేల్, 07 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు పెండింగ్ పనులను ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు సిలివేరి ఇంద్ర గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రక్షణ సేన నాయకుల బృందం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డులో నిలిచిపోయిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈ సందర్భంగా సిలివేరి ఇంద్ర గౌడ్ మాట్లాడుతూ రింగ్ రోడ్డు నిర్మాణంలో కేవలం 200 నుండి 300 మీటర్ల మేర మాత్రమే పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. భూసేకరణకు సంబంధించిన పూర్తి పరిహారాన్ని సంబంధిత రైతుకు వెంటనే అందజేసి, ఈ చిన్నపాటి అడ్డంకిని తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల రవాణా సౌకర్యార్థం మరియు నిత్యం ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం వెంటనే స్పందించి నిలిచిపోయిన రింగ్ రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు పాల్గొన్నారు.

## అంబర్‌పేటలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



అంబర్‌పేట నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకుడు మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.

# గుడుంబా తయారీకి చక్కెర సరఫరా

### – 12 బస్తాలు సీజ్, నిర్వాహకుడు అరెస్ట్ తొర్రూరులో గుడుంబా ముడిసరుకు పట్టివేత

### – శ్రీమాత ట్రేడర్స్ పై దాడి



మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 07(విజన్ ఆంధ్ర ) తొర్రూర్/పెద్దవంగర గుడుంబా తయారీకి ఉపయోగించే చక్కెరను అక్రమంగా సరఫరా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుండి 12 బస్తాల చక్కెరను సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తేదీ 06.10.2026 రోజున సాయంత్రం సమయంలో పెద్దవంగర మండలానికి అక్రమంగా గుడుంబా సరఫరా చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా గుడుంబా తయారీకి ఉపయోగించే ముడి సరుకులను తొర్రూరులోని శ్రీమాత ట్రేడర్స్ నిర్వాహకుడు రేవూరి శ్రీధర్ వద్ద నుండి భారీ మోతాదులో కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు నిందితులతో కలిసి తొర్రూరులోని శ్రీమాత ట్రేడర్స్ షాపులో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో షాపులో అక్రమంగా డంప్ చేసి ఉంచిన 12 బస్తాల చక్కెరను గుర్తించి సీజ్ చేశారు. అనంతరం నిందితుడు రేవూరి శ్రీధర్ ను అదుపులోకి తీసుకొని పెద్దవంగర పోలీస్ స్టేషన్ కు తరలించి అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఈనెల 17న జిల్లా స్థాయి పద్మశాలి ప్రతిభా పురస్కార్ - 2026 అందజేత



మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 07(విజన్ ఆంధ్ర ) తొర్రూరు పద్మశాలి సంఘం అనుబంధ సంస్థ మండల పోపా ఆధ్వర్యంలో మానుకోట జిల్లా స్థాయిలో 18 మండలాల ప్రతిభ కలిగిన పద్మశాలి విద్యార్థినీ, 2026 సంవత్సరపు పద్మశాలి పురస్కారాలు అందజేయనున్నట్లు సంఘం బాధ్యులుజిల్లా పోపా కమిటీ అధ్యక్షులు బుదారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక ప్రకటనలో తెలిపారు బుధవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ.పీజీ మెడిసిన్ ఎంబిబిఎస్ బిహెచ్ఎంఎస్, బి.డి.ఎస్ ఐ.ఐ.టి ట్రిపుల్ ఐటి, వారికి మరియు ఇంటర్, 10వ తరగతిలో ఉత్తమ గ్రేడులు సాధించిన ప్రతిభావంతులైన పద్మశాలి విద్యార్థినీ, విద్యార్థులకు 2026 లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు, రాష్ట్ర స్థాయి క్రీడా పథకాలు సాధించిన వారికి "పద్మశాలి ప్రతిభా పురస్కార్– 2026" కార్యక్రమమును ఈనెల 17 శనివారం రోజున ఉదయం 10:00 గం॥లకు నితిన్ భవన్ (వందేమాతరం ఫౌండేషన్) తొర్రూరు నిర్వహించబడుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమములో జిల్లా వివిధ మండలాలలోని పద్మశాలి సంఘ బాధ్యులు, పోపా బాధ్యులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కుల భాంధవులు, ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, వ్యాపారస్తులు, మేధావులు విద్యార్థినీ, విద్యార్థులు, ఇదే ఆహ్వానముగా భావించి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పురస్కారం పొందగోరే అభ్యర్థులు మార్కుల మెమో, ర్యాంక్ కార్డ్ జిరాక్స్ , బయోడెటా, పాస్ ఫోర్ట్ సైజ్ ఫోటో ఈనెల 15 గురువారం సా॥ 5 గం॥ల లోపు సెల్: 9441670810, 9441055082, 9440672321 నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించాలన్నారు. లేదా తొర్రూరు సంధ్య ప్రింటర్స్ – , మహాలక్ష్మి క్లాత్ స్టోర్స్ – తొర్రూరు లో జిరాక్స్ కాపీలు అందజేయాలని చెప్పారు ఇట్టి సందర్భంగా తొర్రూరు లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో జిల్లా పోపా కమిటీ అధ్యక్షులు బుదారపు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతిభ కలిగిన పద్మశాలి విద్యార్థినీ విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారుఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల పోపా బాధ్యులు కొండ్లె యాకన్న, చందా రవీంద్ర కుమార్, జంజిరాల రవీందర్, వేముల జగన్, దాసరి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ పాలన 'అలీబాబా 40 దొంగల' ముఠాలా మారింది

### - గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్, 07 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన 'అలీబాబా 40 దొంగలు' ముఠా తరహాలో మారిందని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 200 ఎకరాలు కేటాయించి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతో కూడిన మోడల్ కాలనీని నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వే నంబర్ 325లో 9 రోజుల పాటు అధికారులు సర్వే నిర్వహించినా కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో ఒక్క గజం ఆక్రమణ భూమి కూడా లేదని తేలిందన్నారు. 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు అమలు చేయలేక, రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వలేక ప్రజల దృష్టి మళ్లించేందుకే రేవంత్ ప్రభుత్వం ఫామ్‌హౌస్ చుట్టూ తిరుగుతోందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరం, మిషన్ భగీరథ, గురుకులాలు, రైతుబంధు వంటి పథకాలతో ప్రతి ఇంట్లో అభివృద్ధి మార్క్ కనిపించిందని, కానీ రేవంత్ పాలనలో 4 లక్షల కోట్ల అప్పు చేసినా ఒక్క ప్రాజెక్టు కట్టలేదని మండిపడ్డారు. హైదరాబాద్‌లో సెక్షన్ 22ఏ పేరుతో బందిపోట్లలాగా భూములను దోచుకుంటున్నారని, ప్రజాధనాన్ని కొల్లగొడుతున్న వారిపై రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఫామ్‌హౌస్ రాజకీయాలు మానుకొని తక్షణమే రైతు సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు మాదాసు శ్రీనివాస్, నవాజ్ మీరా, నర్సింగరావు, గూడెం కృష్ణారెడ్డి, రఘుపతి రెడ్డి, పాల రమేష్ గౌడ్, హరీష్, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



## శివ్వంపేట్ శివారులో జోరుగా
# అక్రమ ఇసుక దందా

### -చీకటి పడితే రెచ్చిపోతున్న మాఫియా
### -కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

చౌటకూర్, అక్టోబర్ 07 (విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండల పరిధిలోని శివ్వంపేట్ గ్రామ శివారులో రాత్రివేళల్లో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా సాగుతోంది. చీకటి పడితే చాలు ఇసుక మాఫియా రెచ్చిపోతూ, ఎలాంటి అనుమతులు లేకుండా భారీ వాహనాల్లో ఇసుకను తరలిస్తున్నారు. ఈ దందా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడటమే కాకుండా పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

?అధికారుల సమన్వయం ఏదీ?

అక్రమ రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు. రాత్రివేళల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు, నిఘా బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను లూటీ చేస్తున్న వారి వాహనాలను వెంటనే సీజ్ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని శివ్వంపేట్ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

భూపాలపల్లి జిల్లా, రేగొండ, అక్టోబర్ 7(విజన్ ఆంధ్ర )రేగొండ మండల కేంద్రంలో అనారోగ్యంతో మరణించిన దొగ్గెల పోషాలు కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి వారికి మనో ధైర్యం కలిగించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ తనవంతు సహాయంగా రూ 2000/- అందించినారు. . అనారోగ్యంతో యం జి యం హాస్పిటల్ వరంగల్ లో మరణించి బండి రాయమల్లు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ 2000/- ల ఆర్థిక సహాయం అందజేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ మోడెం ఉమేష్ గౌడ్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు తడుక మల్లేష్ గౌడ్ గండి శంకర్ గౌడ్ రేగొండ మాజీ. యం పి టి సి మైన బిక్షపతి గోగుల అశోకరెడ్డి గండి తిరుపతి మాదగాని సారయ్య బండి వెంకటయ్య గండి కొమురయ్య మాదగాని సదయ్య గండి శేఖర్ గుండబోయిన రాజీరు యం డి రాజాసాహెబ్ కోలేపాక రమేష్ రొంటాల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసులకు ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగ చిన్నారులకు పెన్షన్ ఇవ్వాలి
### - సీపీఎం మల్లేష్

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 07 (విజన్ ఆంధ్ర): గాదిగూడ మండలం కుండి షెకుగూడ ఆదివాసులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, మారుతిగూడ వికలాంగ చిన్నారులకు పెన్షన్ అందించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ.. మారుమూల ఆదివాసీ గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు. కుండి షెకుగూడలో పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పూర్తి చేయాలని, శిథిలావస్థకు చేరిన స్కూల్ భవనం స్థానంలో నూతన భవనంతో పాటు ప్రహరీగోడ నిర్మించాలని కోరారు. అలాగే మారుతిగూడ ప్రభుత్వ పాఠశాలలో అదనపు టీచర్ పోస్టు మంజూరు చేయాలని, కొలాంగూడ నుండి చిన్న కుండి వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ సానుకూలంగా



స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం పట్ల మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అన్నమొల్ల కిరణ్, బొజ్జ ఆశన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆర్. మంజుల, నాయకులు ఆరిఫాబేగం, గ్రామ ఉపసర్పంచ్ భీంరావు, గ్రామస్తులు గంగారాం, సుంగు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి ఆధ్వర్యంలో
# పాద యాత్రను విజయవంతం చేయండి

భూపాలపల్లి అక్టోబర్ 07 (విజన్ ఆంధ్ర ) ఇండియా కూటమి ఆధ్వర్యంలో కాంగ్రెస్, సీపీఐ, సీపిఎం, టీజేఎస్, సీపీఐ(ఎంఎల్) పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన గురువారం నాడు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో "రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర" చేపట్టబోతున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు.ప్రవీణ్ కుమార్,టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కిరణ్, సిపిఎం జిల్లా నాయకులు ఆకుదారి రమేష్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కును పరిరక్షించాలని, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉ ండేలా చూడాలని, ఫామ్ -6లో తీసుకొచ్చిన మార్పులపై స్పష్టత ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు.హనుమాన్ టెంపుల్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు పాదయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ఇండియా కూటమి నాయకులు,



కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్,సిపిఐ, సిపిఎం నాయకులు నేరెళ్ల జోసెఫ్, అఖిల్ కిషోర్ నాగరాజు కోనూరి భగత్, మరాఠీ కాంతారావు, పోతుల పవన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్లలో జాప్యం సహించేది లేదు

### - రైతులకు సకాలంలో సేవలందించాలి
### - ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య

కాటారం డివిజన్ ప్రతినిధి, అక్టోబర్ 7 (విజన్ ఆంధ్ర): రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు సకాలంలో అందడంలో జాప్యం జరుగుతోందన్న ఫిర్యాదుల నేపథ్యంలో కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య బుధవారం కాటారం డివిజన్ కేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిపేరింగ్ సెంటర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల పరిస్థితిని పరిశీలించి, రైతులకు సకాలంలో ట్రాన్స్‌ఫార్మర్లు అందించడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని సిబ్బందిని ప్రశ్నించారు. రైతులు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడకుండా వెంటనే మరమ్మతులు పూర్తి చేసి ట్రాన్స్‌ఫార్మర్లను అందించాలని సూచించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో ఈ ప్రాంత రైతాంగానికి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుల నుంచి ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయరాదని సిబ్బందికి స్పష్టం చేశారు. రిపేర్లలో జాప్యానికి గల కారణాలను తెలుసుకుని, పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. విద్యుత్ శాఖ



డీఈతో ఫోన్‌లో మాట్లాడి రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారం రోజుల్లో రైతాంగం ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పిల్లమరి రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, మండల ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్‌రెడ్డి, నాయకులు ఆత్మకూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జోగిపేట పోస్ట్ ఆఫీస్ అధికారిగా పరమేశ్వర్ బాధ్యత స్వీకరణ

జోగిపేట విజన్ ఆంధ్ర అక్టోబర్ 07 : జోగిపేట పోస్ట్ ఆఫీసర్గా బుధవారం నాడు స్థానిక పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన పరమేశ్వర్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ప్రెస్ క్లబ్ అందోల్ మండల అధ్యక్షులు ఆనంద్ వర్ధన్ అందోల్ నియోజకవర్గం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి యాదగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాపారవేత్త సార శివకుమార్ అందోల్ నీటిపారుదల శాఖ జూనియర్ అసిస్టెంట్ కోన పార్టీ అనిల్ ఆఫీస్ సిబ్బంది శాలువాతో సన్మానం చేసి సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది జగదీశ్వర్ వసంత రాములు మోహన్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు

## చిన్నంబావిలో ఘనంగా పోషణ్ మాసోత్సవాలు

చిన్నంబావి, అక్టోబర్ 07:(విజన్ ఆంధ్ర) పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు రైతు వేదికలో సమగ్ర శిశు అభివృద్ధి సేవల సంస్థ ఆధ్వర్యంలో "మన అంగన్‌వాడీ -- మన బాధ్యత" అనే నినాదంతో '9వ రాష్ట్రీయ పోషణ్ మాసం' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... గర్భిణులు, బాలింతలు, చిన్నారులు రోజువారీ ఆహారంలో ప్రోటీన్లు,విటమిన్లు పుష్కలంగా ఉండేలా చూసుకోవాలని, స్థానికంగా లభించే సేంద్రీయ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. సమాజంలో బాల్య వివాహాలను అడ్డుకోవాలని కోరడంతో పాటు పదేళ్లు పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించగా, అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన రకరకాల పోషకాహార పిండివంటల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూర్య ఆదర్శ్ గౌడ్, సిడిపిఓ షేక్ సన్వీరా, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఏ.సోని, సర్పంచ్ వి.బిచ్చన్న, ఉపసర్పంచ్ సుదర్శన్, బాలల పరిరక్షణ విభాగ ప్రతినిధి నరేందర్, మండల అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు, ఆరోగ్య కార్యకర్తలు (ఏఎన్ఎం), ఆశా కార్యకర్తలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ధర్మశాస్త్ర భక్త సమాజం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ప్రత్యేక భిక్షా కార్యక్రమం ప్రారంభం

కూకట్ పల్లి,(విజన్ ఆంధ్ర) అక్టోబర్ 08 : అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులకు మధ్యాహ్న భోజనం విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-3లోని శ్రీ ధర్మశాస్త్ర భక్త సమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక భిక్షా కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కార్యక్రమాన్ని ప్రారంభించి అయ్యప్ప స్వాములకు భిక్షా సేవలను అందించారు. ధర్మశాస్త్ర భక్త సమాజం ఆధ్వర్యంలో బుట్ట రాంబాబు గురుస్వామి, నూతి రాంబాబు నాయుడు గురుస్వామి నాయకత్వంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులకు ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉద్యోగాలు, వ్యాపారాలు మరియు ఇతర దినచర్యలతో నిమగ్నమై ఉండే అయ్యప్ప భక్తులు భోజనం కోసం ఇబ్బందులు పడకుండా ఉండాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి భక్తులకు సేవ చేయడం మహోన్నతమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని అన్నారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. నిర్వాహకులు మాట్లాడుతూ,



అయ్యప్ప మాలధారుల కోసం చేపట్టిన ఈ భిక్షా కార్యక్రమాన్ని మండల కాలమంతా నిరంతరాయంగా కొనసాగించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల ఆశీస్సులతో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మశాస్త్ర భక్త సమాజం సభ్యులు, గురుస్వాములు, అయ్యప్ప మాలధారులు, భక్తులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

**- కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా కూకట్‌పల్లిలో పార్టీ శ్రేణుల సమావేశం**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 08: రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అధ్యక్షతన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అధిష్ఠానం సూచనలను పాటిస్తూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

అలాగే కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐతో పాటు వివిధ అనుబంధ విభాగాల నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, సమావేశానికి హాజరై తనకు మద్దతు తెలిపిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,



కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, అందరి సూచనలు, సలహాలను స్వీకరిస్తూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తే ఎన్నికల సమయంలో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలమని ఆయన అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అందరి సహకారం కోరుతున్నానని తెలిపారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ మరియు డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా: డా. జోయల్ చంద్ర కుమార్

**- హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 08: హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా డా. జోయల్ చంద్ర కుమార్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని సంస్థ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు, జాతీయ చైర్మన్ మహమ్మద్ తక్హీర్ అలీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా డా. జోయల్ చంద్ర కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా డా. జోయల్ చంద్ర కుమార్ మాట్లాడుతూ.. సమాజంలో చాలామంది సామాన్య ప్రజలకు తమ హక్కులపై పూర్తిస్థాయి అవగాహన లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తమకు ఎదురవుతున్న సమస్యలను





ఎవరికి తెలియజేయాలి, పరిష్కారం కోసం ఎవరిని సంప్రదించాలి అనే విషయాలపై కూడా చాలామందికి అవగాహన లేదన్నారు. ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన మార్గదర్శకత్వం అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఆఫ్ ఇండియా కార్యకలాపాలను మరింత విస్తృతం చేసి, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని డా. జోయల్ చంద్ర కుమార్ పేర్కొన్నారు.అనంతరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొమ్ము ఓదెలు నూతనంగా నియమితులైన రాష్ట్ర అధ్యక్షులు డా. జోయల్ చంద్ర కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెండు నెలలుగా నిర్వహించిన కార్యక్రమాలు, సంస్థ విస్తరణకు చేపట్టిన చర్యలను రాష్ట్ర కమిటీకి వివరించారు. పెద్దపల్లి జిల్లా సభ్యులు సైతం జిల్లా స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలను వివరించారు.ఈ కార్యక్రమంలో సంస్థ నేషనల్ జనరల్ సెక్రటరీ సన, నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రమ్యశ్రీ, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, వివిధ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రటరీ గడ్డం సత్యనారాయణ, మీడియా సెక్రటరీ బోయిని ప్రసాద్, జాయింట్ సెక్రటరీ గీట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల పాత పేపర్ల అమ్మకానికి కొటేషన్ల గడువు పొడిగింపు: డీఈవో పి. చంద్రయ్య

నస్పూర్ (మంచిర్యాల), అక్టోబర్ 7 (విజన్ ఆంధ్ర) : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల మార్చి 2025 మరియు జూన్ 2025 స్పాట్ వాల్యుయేషన్‌కు సంబంధించిన పాత సమాధాన పత్రాలను విక్రయించేందుకు స్థానిక వ్యాపారుల నుంచి కోరే కొటేషన్ల గడువును పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

గతంలో నిర్ణయించిన గడువును తేదీ 13.10.2026 (మంగళవారం) వరకు పొడిగిస్తున్నట్లు పేర్కొన్నారు. పాత పేపర్లు కొనదలచిన ఆసక్తిగల వ్యాపారులు ఈ క్రింది నిబంధనలను పాటించాలని సూచించారు. ధరావత్తు సొమ్ము అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే "జిల్లా విద్యాశాఖ అధికారి, మంచిర్యాల" పేరు మీద డిమాండ్ డ్రాఫ్ట్ (డీ.డీ) రూపంలో తీసుకోవాలి.

కొటేషన్ సమర్పణ: కిలో పేపరు కొనుగోలు చేసే ధరను స్పష్టంగా పేర్కొంటూ సీల్డ్ కవర్లో ఉంచాలి. డీ.డీ మరియు కొటేషన్ కవర్‌ను జత చేసి సమర్పించాలి. చివరి తేదీ 13.10.2026 (మంగళవారం) సమయం సాయంత్రం 4:00 గంటల లోపు మంచిర్యాలలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయము (ఐడీఓసీ) నందు నేరుగా హాజరై అందజేయాల్సి ఉంటుంది. నిర్దేశిత సమయం దాటిన తర్వాత వచ్చిన కొటేషన్లు స్వీకరించబడవని జిల్లా విద్యాశాఖ అధికారి పి. చంద్రయ్య స్పష్టం చేశారు.

## జీడిమెట్లలో గంజాయి సేవిస్తున్న 8 మంది అరెస్ట్

**- ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడ్డ నిందితులు.. ఎన్డీపీఎస్ చట్టం కింద కేసులు**

**-గంజాయి విక్రయాలు, సరఫరా, నిల్వపై పోలీసుల నిఘా ముమ్మరం**

**- మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7 (విజన్ ఆంధ్ర): జీడిమెట్లలో గంజాయి వినియోగంపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ప్రత్యేక తనిఖీలు చేపట్టిన జీడిమెట్ల పోలీసులు.. గంజాయి సేవిస్తున్న ఎనిమిది మందిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని అరెస్టు చేసి, నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్డీపీఎస్) చట్టంలోని సంబంధిత నిబంధనల కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### గంజాయిపై నిఘా ముమ్మరం

జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలు, సరఫరా, నిల్వ, రవాణాపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. గంజాయి వినియోగానికి పాల్పడుతున్న వారిని గుర్తించడంతో పాటు.. వారికి మత్తు పదార్థాలు ఎక్కడి నుంచి సరఫరా అవుతున్నాయనే అంశంపైనా దృష్టి సారించినట్లు తెలిపారు. అనుమానాస్పదంగా గంజాయి విక్రయాలు లేదా సరఫరా జరుగుతున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

### యువత అప్రమత్తంగా ఉండాలి

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడటం వల్ల ఆరోగ్యంతో పాటు విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితం, భవిష్యత్తుపైనా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### కఠిన చర్యలు తప్పవు

గంజాయి విక్రయాలు, సరఫరా, నిల్వ, రవాణా, వినియోగానికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జీడిమెట్ల పోలీసులు స్పష్టం చేశారు. మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యకలాపాల్లో ఎవరైనా పాల్గొంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. 'మత్తు పదార్థాలకు నో చెప్పండి.. సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండండి' అని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ప్రగతి/పీఎంజీ ప్రాజెక్టులకు వీడియో కాన్ఫరెన్స్



మహబూబ్‌నగర్ : తెలంగాణలోని ప్రగతి/పీఎంజీ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలపై బుధవారం ఢిల్లీ నుంచి భారత ప్రభుత్వ క్యాబినెట్ సెక్రటేరియట్ కార్యదర్శి (కోఆర్డినేషన్) మనోజ్ గోవిల్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో అమలవుతున్న నీటిపారుదల, రైల్వే ప్రాజెక్టుల పురోగతిని సమావేశంలో సమీక్షించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించడంపై చర్చించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్--డోన్ రైల్వే లైన్ డబ్లింగ్‌కు సంబంధించిన భూసేకరణ పురోగతిని కలెక్టర్ వివరించారు. రైల్వే లైన్ డబ్లింగ్‌కు సంబంధించిన భూసేకరణ దాదాపుగా పూర్తయిందని, స్వల్పంగా మిగిలి ఉన్న భూసేకరణను కూడా త్వరలోనే పూర్తిచేస్తామని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో కలెక్టర్ తో పాటు ఆర్.డి.ఓ నవీన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమ్మపల్లిలో భూముల రీసర్వేపై అవగాహన సదస్సు

**- మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ**




మహబూబ్ నగర్ : జడ్చర్ల మండలం అమ్మపల్లి గ్రామంలో చేపట్టనున్న భూముల రీసర్వేపై నిర్వహించిన గ్రామసభ/అవగాహన సదస్సులో మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ ఎస్ఎల్ఆర్, జడ్చర్ల తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్, రెవెన్యూ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. రీసర్వేలో ఆధునిక రోవర్ సర్వే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భూములను ఖచ్చితంగా కొలవడంతో పాటు, భూముల హద్దులను నిర్ధారించడం జరుగుతుందని వివరించారు. రీసర్వే పూర్తయిన అనంతరం భూముల హద్దులను స్పష్టంగా గుర్తించి, సంబంధిత భూయజమానులకు ల్యాండ్ పార్సెల్ మ్యాప్స్ (భూ‌వీం) అందజేయడం జరుగుతుందని తెలిపారు. భూముల హద్దులు, రెవెన్యూ రికార్డులకు సంబంధించి భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, సమగ్రంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రీసర్వే కార్యక్రమం సజావుగా, సమర్థవంతంగా పూర్తయ్యేందుకు గ్రామస్థులు అధికారులకు పూర్తి సహకారం అందించాలని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# కల్వకుర్తిలో భారీ చోరీ

## – 50 తులాల వెండి, 4 తులాల బంగారం, రూ.1.50 లక్షల నగదు అపహరణ



కల్వకుర్తి, విజన్ ఆంధ్ర అక్టోబర్ 07: నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామంలో భారీ దొంగతనం చోటుచేసుకుంది. రిటైర్డ్ CRPF ఉద్యోగి కనక శేఖర్ తండ్రి రాములు (57) ఇంట్లో గుర్తుతెలియని దొంగలు చొరబడి బంగారం, వెండి, నగదు ఎత్తుకెళ్లారు.

ఘటన వివరాలు:

బాధితుడు రాములు తన భార్య జగదాంబతో కలిసి మహబూబ్ నగర్ లో ఉన్న తన కూతురు ఇంటికి మంగళవారం అనగా తేదీ 06 ఉదయం 11:30 గంటలకు వెళ్లారు. తిరిగి బుధవారం ఉదయం 06:30 గంటలకు ఇంటికి వచ్చి చూడగా బయట గేటు తాళం తీసి ఉంది. మెయిన్ డోర్ తాళం పగలగొట్టి పక్కకు పడేసి ఉంది. ఇంటి లోపలికి వెళ్లి చూడగా రెండు బీరువాల తలుపులు పగలగొట్టి అందులోని లాకర్లలో ఉన్న విలువైన వస్తువులు మాయమయ్యాయి.

### చోరీ అయిన సొత్తు వివరాలు:

– బంగారం (మొత్తం 4 తులాలు): బటువులు – 4 కలిసి 2 తులాలు, చిన్న గొలుసులు 5 జతలు – 1 తులం, చెవుల కమ్మలు 3 జతలు – 1 తులం, నల్లపూసల దండ 1 – 1 తులం.

– వెండి (మొత్తం 50 తులాలు): కాళ్ల గొలుసులు 2 జతలు – 20 తులాలు, చిన్న గొలుసులు 5 జతలు – 30 తులాలు.

– నగదు: రూ. 1,50,000/-

మొత్తం విలువ సుమారు రూ. 6 లక్షల పైమాటే ఉంటుందని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐ:

విషయం తెలుసుకున్న కల్వకుర్తి పట్టణ సీఐ భీమ్ కుమార్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీంను పిలిపించి వేలిముద్రలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పగటిపూట ఇంట్లో ఎవరూ లేని సమయంలో చోరీ జరగడంతో కల్వకుర్తి పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

# ఓటు హక్కు పరిరక్షణకు ఇండియా కూటమి గళం

**- గోదావరిఖని వీధుల్లో కాంగ్రెస్ భారీ ర్యాలీ**
**- ఎస్ఐఆర్ ప్రక్రియపై ఆందోళన**
**- ఈసీ తీరును నిరసిస్తూ సీఈసీ దిష్టిబొమ్మ దహనం**
**- ప్రతి ఓటరే ప్రజాస్వామ్యానికి బలం**
**- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**





పెద్దపల్లి బ్యూరో చీఫ్, అక్టోబర్ 7 (విజన్ ఆంధ్ర): ఓటు హక్కు పరిరక్షణ ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొంటూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకుండా చూడాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు బుధవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టాయి. ఎండీ ముస్తఫా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ మెయిన్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు సాగి ప్రజల దృష్టిని ఆకర్షించింది. కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ముఖ్య అతిథులుగా హాజరై ఆందోళనకు మద్దతు ప్రకటించారు. పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు కేంద్ర ఎన్నికల సంఘం విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలతో ర్యాలీని హోరెత్తించారు.
ర్యాలీ అనంతరం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన వ్యక్తుల పేర్లు తొలగించే పరిస్థితులు తలెత్తకూడదని, ఎన్నికల సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండాలని, ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న మార్పులు, తొలగింపులపై సమగ్ర విచారణ చేపట్టాలని వారు కోరారు. ఓటు హక్కు కేవలం ఎన్నికల్లో పాల్గొనే అవకాశం మాత్రమే కాదని, రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొంటూ ప్రతి అర్హ పౌరుడి హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదేనని స్పష్టం చేశారు.
ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని నిలబెట్టాలంటే ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, జవాబుదారీతనంతో సాగాలని నాయకులు అభిప్రాయపడ్డారు. రాజకీయ జోక్యం, వివక్ష లేదా అర్హులైన ఓటర్లకు నష్టం కలిగించే చర్యలకు తావు లేకుండా జాబితా సవరణ జరగాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించడం ప్రజాస్వామ్యానికి తీరని నష్టం కలిగిస్తుందని హెచ్చరిస్తూ, ప్రతి పౌరుడికి తన ఓటు హక్కు వినియోగించే అవకాశం కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. ఇదే సందర్భంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై నెలకొన్న అనుమానాలు, అభ్యంతరాల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, వామపక్ష పార్టీల ప్రతినిధులు, కార్మిక, యువజన, మహిళా సంఘాల నేతలు మరియు వివిధ కుల, సామాజిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళనకు మద్దతు తెలిపారు.

# ఓట్ల సవరణ (ఎస్ ఐ ఆర్) లో అక్రమాలకు పాల్పడిన కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ వెంటనే రాజీనామా చేయాలి

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**
**రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి**
**- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో భారీ ర్యాలీ**



అచ్చంపేట అక్టోబర్ 7 (విజన్ ఆంధ్ర) : ఓట్ల సవరణ ఎస్ఐఆర్లో అక్రమాలకు పాల్పడిన కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి డిమాండ్ చేశారు బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అచ్చంపేట వై జంక్షన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ సిల్క్ మేరకు ఓటర్ల జాబితాలో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఆరులైన ఓటర్ల హక్కులను దెబ్బతీసే విధంగా ఇలాంటి చర్యలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని ఓటర్ల జాబితాలో పారదర్శకత నిష్పక్షపాతత్వం న్యాయం ఉండాలని వారు పేర్కొన్నారు ఓటర్ల జాబితాలో జరిగిన మార్పు ఓట్లు తొలగింపు పై సమగ్ర విచారణ చేపట్టాలని సరళమైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు ఫారం సిక్స్ ప్రక్రియలో లోపాలకు తక్షణమే కరిస్తారన్నారు తొలగించిన ఓట్లను పోరాటపర్స్ సాధించి పరిశీలించి అరుంధతి ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలోకి చేర్చాలన్నారు ఎన్నికల వ్యవస్థలో ఆరదర్శకతనం పెంచాలని అన్నారు ప్రతి ఓటరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎన్నికలను బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ డిమాండ్ చేశారు ఓటు హక్కుకు ఎలాంటి బంధం కలిగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గణేష్ ఉత్సవాలను విజయవంతం చేసినందుకు ఎస్సైకి సన్మానం

ముధోల్: 07అక్టోబర్:విజన్ ఆంధ్ర : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతం చేసినందుకు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ ను బుధవారం పోలీస్ స్టేషన్ లో గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని వినాయక మండపాల వద్ద ఏడు రోజులపాటు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా పోలీసులచే బందోబస్తు నిర్వహించడం అభినందనీయమన్నారు. పండుగలను శాంతియుతంగా జరుపుకునేందుకు కృషి చేసిన ఎస్సైకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ రాజేందర్ మరియుఇమ్రాన్, మోనిస్ తూరఖాన్,ఎక్రర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.




## 37 సార్లు రక్తదానం చేసిన బొడ్డు కిరణ్

**- ఘనంగా సత్కరించిన మున్నూరు కాపు సంఘం నాయకులు.**

ఉట్నూర్ 07( విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ పట్టణ కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు డివిజన్ అధ్యక్షులు బొడ్డు కిరణ్ గారిని ఘనంగా సన్మానించారు.
గర్భిణీ స్త్రీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, వివిధ సమస్యలతో చికిత్స పొందుతున్న రోగులకు అత్యవసర సమయాల్లో మానవతా దృక్పథంతో ఆపద్బాంధవుడిగా 37 సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన బొడ్డు కిరణ్ గారి సేవలను మున్నూరు కాపు సంఘం నాయకులు గుర్తించి అభినందించిసత్కరించారు. అత్యవసర సమయంలో రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు తన వంతు సహాయం అందిస్తున్న బొడ్డు కిరణ్ గారి సేవలు అభినందనీయమని సంఘం నాయకులు కొనియాడారు. రక్తదానం–-ప్రాణదానం" అనే స్ఫూర్తితో ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో బొల్లిగన్నే రాజేశ్వర్ .గంట విజయ్ , డా.రమణ .నల్లోల్ల చంద్రకాంత్ .ధరణి రాజేష్ చేపూరి సంపత్ .సిద్ధం రాజేశ్వర్ గురిజాల సత్యం .కోల సత్యం గబొడ్డు నరేష్ ఏరుకొండ సందీప్ పొన్నం జగన్ పటేల్ .పొన్నం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.